

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE


సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 123 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 31, మార్చి 2025 | పేజీలు 4 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# పంచాంగాలతో.. పరేషాన్ !







డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

**హైదరాబాద్(జై భీమ్ డెస్క్)**

భారతదేశ వ్యాప్తంగా పంచాంగాలకు తిరుగులేని సంపద దొరుకుతుందని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. మూఢనమ్మకాల పేర్ల మీద మూఢాచారాల పేర్ల మీద సామాన్య ప్రజల మనోభావాలను ఆసరగా చేసుకొని పంచాంగాలు నిర్వహిస్తుండడం పెద్ద మోసమన్నారు. నిజంగా పంచాంగాల్లో బలం ఉన్నట్లయితే ప్రజల ప్రాణాలను ఎందుకు కాపాడలేకపోతున్నాయని ప్రశ్నించారు. మనుషుల వ్యక్తిగత జీవనశైలిని పసిగట్టగలమంటూ భవిష్య జీవితంలో జరగబోయే వాటిని ముందుగానే చెబుదామంటూ ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. జాతకాల పేర్ల మీద జబర్దస్త్ గా డబ్బు సంపాదిస్తున్నారన్నారు. జాతకాల కింద నలిగిపోతున్న ప్రజలను ఎవరు కాపాడలేకపోతున్నారన్నారు. మనుషుల మూఢనమ్మకాలు ఎంతటి స్థితికి దిగజారుతున్నాయో జాతకాలను బలంగా విశ్వసిస్తున్న సమాజాన్ని బట్టి అర్థం చేసుకోవాలన్నారు. రాజకీయ నాయకులు ఎక్కువ శాతం విశ్వసించేది జాతకాలనేనంటూ పంచాంగాలు చెప్పించుకుంటే పదవులు దక్కుతాయని కోట్ల రూపాయల ఖర్చులు చేస్తూ పంచాంగాలు చెప్పించుకుంటున్నారన్నారు. పంచాంగాలు తాకిడి రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా భారతదేశాన్ని శాసించే స్థాయికి చేరువైందన్నారు. నిజంగా భవిష్యత్ తరంలో జరగబోయే సంఘటనలను పంచాంగదారులు పసిగట్టి సమాజానికి తెలియజేస్తున్నప్పుడు మాలవున ప్రాణాలు పోకుండా పంచాంగాల ప్రభావాన్ని ఎందుకు సృష్టించలేకపోతున్నారన్నారు. ప్రభుత్వాలు,రాజకీయపరంగా గెలుపోటముల నిర్ధారణలను

- మిగతా 2లో..

దైవంశ సంభూతుల్లాగా ప్రమోట్ చేసుకుంటున్నారు

పంచాంగాల పేర్లు మీద కోట్ల ఆస్తులు సంపాదిస్తున్నారు

పంచాంగాలే కరెక్ట్ అయితే ప్రజల ప్రాణాలు కాపాడవచ్చు కదా !

ప్రభుత్వాలు పడిపోతాయని వల్లిస్తున్న పంచాంగాల్లో నిజమెంత

సామాన్యుల మనోభావాలను దెబ్బతీస్తున్న పంచాంగాలు

అమాయక ప్రజలను ఎన్నుకొని పంచంగాల పేర్లతో దోచుకుంటున్నారు

పంచాంగాల వేషధారణ ప్రముఖులను సైతం బుల్తా కొట్టిస్తుంది

పంచాంగాల కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు

మూఢనమ్మకాల మూఢాచారాలతో నిర్మోహమాటం లేకుండా మోసగిస్తున్నారు

ప్రజలను పట్టిపీడిస్తున్న బలవంతపు ఆచారాలు

డాక్టర్ బరిగెల శివ

# బాధ్యతను "మరచిన" ప్రభుత్వాలు

## మతాలను రెచ్చగొడుతున్నది ఎవరు మతాల మధ్య చిచ్చు పెడుతున్నది ఎవరు

క్రీస్తు కొరకు హతసాక్షి ఐన పాస్టర్ ప్రవీణ్ పగడాల

పోస్టుమార్టం నివేదికలు ఉన్నట్టా లేనట్టా క్రిమినల్స్ ని కాపాడడానికి ప్రభుత్వాలు ఇంతలా ప్రయాసపడాలా !

దేవుళ్ళ పేరు మీద దాడులు.. మతాల పేరు మీద మర్డర్లు దేశ సంస్కృతి ఎటు పోతుంది

భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తామని ప్రమాదం చేసిన ప్రభుత్వాలు చేసే పనులివేనా.!


పోలీస్ శాఖ విచారణ పేరున కాలయాపన చేస్తుంది ఎందుకు...!

ఏ మత ధర్మంలో ఉంది.... ప్రముఖ క్రైస్తవుల ప్రాణాలు తీయమని.!

పాస్టర్‌ను హతమార్చినోళ్లకు భద్రత కల్పిస్తున్న ప్రభుత్వాలు.?

క్రైస్తవులను తక్కువ అంచనా వేస్తే పొరపాటే. ప్రపంచ దేశాలలో అత్యధిక జనాభా క్రైస్తవులదేనన్న సంగతి మర్చిపోవద్దు

డాక్టర్ బరిగెల శివ








డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

క్రైస్తవ సంఘ కాపరి హత్యకు సంబంధించిన ఆధారాలను విజువల్స్ రూపంలో పకడ్బందీగా చూపించబడుతున్నప్పటికిని కేసు విచారణలో వేగవంతం లేదు.... ప్రభుత్వాల స్పందనలేదని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా మందలించారు. మాధ్యమాలలో కావలసినంత సమాచారం దొరుకుతున్నప్పటికిని హత్యానిర్ధారణను ఎందుకు అంగీకరించలేకపోతున్నారంటూ ప్రభుత్వ యంత్రాంగాలపై ప్రభుత్వ నాయకులపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా 260 కోట్లకు పైన క్రైస్తవులు ఉండగా లౌకిక భారతదేశంలో మాత్రం మతకోల్లోలాలను రెచ్చగొడుతూ క్రైస్తవాన్ని పూర్తిగా నిర్మూలించే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయన్నారు. ప్రపంచం మెచ్చే దైవజనున్ని అతి కిరాతకంగా హత్య చేస్తే ప్రభుత్వాలు

- మిగతా 2లో..

# హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో ఉగాది వేడుకలు

హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో వరి పండిందని వెల్లడి

పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తామని ప్రకటన



హైదరాబాదులోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో శ్రీ విశ్వావసు నామ ఉగాది వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... ఈ ఏడాది ప్రజలంతా సుభిక్షంగా ఉంటారని భావిస్తున్నానని తెలిపారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలనే సంకల్పంతో పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. అభివృద్ధి అన్నప్పుడు అడ్డంకులు రావడం సహజమేనని పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్ర ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉగాది షడ్రుచుల కలయికగా ఉందని అభివర్ణించారు. బడ్జెట్ లో విద్య, వైద్య ఆరోగ్య, మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యమిచ్చామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలంటే శాంతిభద్రతలు అదుపులో ఉండాలని అన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నామని, అసాంఘిక శక్తులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని ఉద్ఘాటించారు. తాము నిర్మించబోయే ఫ్యూచర్ సిటీ దేశంలోని కొత్త నగరాలకు మోడల్ సిటీగా మారుతుందని అన్నారు. ఇక, దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో వరి పండిందని, ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు కూడా ఇంత వరి పండలేదని రేవంత్ రెడ్డి తెలిపారు. రేషన్ లో సన్నబియ్యం పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకున్నామని, మన రైతులు పండించిన పంటను పేదలకు పంచబోతున్నామని చెప్పారు.

# పేదరికం లేని సమాజమే నా జీవితాశయం

గత ప్రభుత్వంలో అందరికీ అవమానాలే...

ఇక వచ్చే ఐదేళ్లూ అందరికీ రాజపూజ్యం

ఈ ఉగాది తెలుగువారి జీవితాల్లో వెలుగులు నింపాలి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో పాల్గొన్న సీఎం

వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి కళారత్న, ఉగాది అవార్డుల ప్రదానం

3

జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem

# సంపాదకీయం

# పంచాంగాలతో పరేషాన్

ముందుగానే పసిగట్టి జ్యోతిష్యం చెబుతున్న పంచాంగదారులు రాజకీయ ఫలితాలు వెలువడే సరికి తప్పించుకు తిరుగుతున్నారన్నారు. ఊహించిన ఫలితాలు తామరవుతుండడంతో సమాజంలో ముఖం చూపెట్టలేక తలదించుకొని తిరగాల్సిన పరిస్థితిలు ఎదురవుతున్నాయన్నారు. ఒకవైపు మూఢనమ్మకాలపై దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ప్రభుత్వాల ఆధ్వర్యంలో సాంకేతికమైన అవగాహన కార్యక్రమాలు, అవగాహన సదస్సులు కోకోల్లోలం జరుగుతుండగా వాటన్నింటిని పరిగణలోకి తీసుకోకుండా కనీసం పట్టించుకోకుండా ఇటు ప్రజలు అటు అధికారులు ప్రజా నాయకులు పంచాంగాలను, జాతకాలను, మూఢనమ్మకాలను బలంగా విశ్వసిస్తున్నట్లు సమాజంలో జరుగుతున్న అన్ని విధాల సంఘటనలు వెలుగులోనికి తెస్తున్నాయన్నారు. చివరకు మానవ జీవన మనుగడను శాసించే స్థాయికి పంచాంగాలు చేరువయ్యాయన్నారు. అమాయక ప్రజలే కాకుండా అత్యంత జ్ఞానవంతులు కూడా జాతకాల వలలో పడి జేబులు కాలు చేసుకుని భయంకరంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. అంచనాలకు మించి జ్యోతిష్యులు, జాతకాలు చెప్పేటోళ్లు, పంచాంగదారులు, ప్రభుత్వాలతో పాటు అన్ని రకాల ప్రజలను శాసిస్తూ రాజకీయ నాయకుల కన్నా ఎక్కువ పలుకుబడిని సంపాదించుకుంటున్నారన్నారు. దేవుళ్ళను విశ్వసించడం,దేవుళ్లను పూజించడం, దేవుళ్లను బలంగా నమ్మడం, మానవ జీవితంలో అత్యంత ప్రధాన ఘట్టమైనప్పుడు. మనుషులు చెప్పే వేషధారణ పంచంగాలను ఎలా విశ్వసిస్తున్నారో ఏమీ అర్థం కావడం లేదన్నారు. సామరస్యంగా జీవిస్తున్న జనాల మధ్య పంచంగాన్ని తెచ్చిపెట్టి ప్రజలను విలువైన ప్రలోభాలకు గురిచేస్తూ ప్రజల మానసిక స్థితిని దెబ్బతీస్తున్నారన్నారు. మనిషి జీవితంలో అత్యంత విలువైనది ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసమేనని తెలుపుతూ చివరకు వాటిని కూడా శాసించే స్థాయికి పంచాంగాలు పెరిగిపోతుండడంతో సమాజంలో జాతకాలను నమ్మే వాళ్ళ శాతం దినదినానికి పెరిగిపోతుందన్నారు. ఎక్కువగా మహిళలను టార్గెట్ చేసుకొని కుటుంబాలలో అంతా మేలు జరిగే విధంగా సౌకర్యాలను, సౌలభ్యాలను కల్పిస్తామంటూ మూఢనమ్మకాల పేర్ల మీద జాతకాలు, పంచాంగాలు కొనసాగిస్తుండడం పూర్తిగా తప్పు పట్టారు. ప్రజల నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని పంచంగాల పేరుతో ప్రవేశం చేస్తుండడమే కాకుండా చట్టాలకు వ్యతిరేకంగా ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సునాయసమైన డబ్బు సంపాదనను లక్ష్యంగా పెట్టుకుని సమాజాన్ని శాసిస్తున్నారన్నారు. సాటి మనిషి కష్టంలో ఉంటే పైసా సాయం చేయలేని మానవత్వం కలిగిన నేటి సమాజంలో పంచాంగాల కోసం జాతకాల కోసం మూఢనమ్మకాల విశ్వాసం కోసం మాత్రం లెక్కలేనంత సొమ్మును దుబారాగా ఖర్చు చేస్తున్న దేశ ప్రజలకు దండాలు పెట్టాలన్నారు. పంచాంగాల ప్రభావాన్ని నిర్మూలిద్దాం మానవ విశ్వాసాన్ని దృఢంగా నమ్ముదాం అంటూ సమాజానికి పిలుపునిచ్చారు.

# ఆరోగ్యకరం... నింబ కుసుమ సేవనం

వేప పువ్వు గుణ వంతమైన ఓషధి. రక్తాన్ని శుద్ధి చేసి, వృద్ధి పరిచే గుణం కలిగి ఉంటుంది. వైద్యానికి చాలావరకు ఉపయోగించే వేప చెట్టుకు ప్రాధాన్యత ఉంది. వృక్ష సర్వాంగాలు వైద్యానికి ఉప యుక్తాలే. ప్రధానంగా రోగ క్రిమి నాశని (యాంటీ బయాటిక్) గా వాడటం కద్దు. మానవునికి ఆరోగ్య ప్రదాయిని అయిన వృక్ష రాజాలలో వేప ముఖ్యమైనది. స్వర్గలోకంలో నిాూఎఎతీశీంఱు వృక్షం యొక్క అంశతో, భూలోకాన "వేపచెట్టు" పుట్టిందని, మహారాష్ట్ర సంప్రదాయక విజ్ఞానం స్పష్ట పరుస్తున్నది. ప్రాణవాయువు మూలాధారమైన వేప వృక్ష గాలి ఆరోగ్య ప్రధానమైనదని, విజ్ఞాన శాస్త్రం స్పష్టం చేస్తున్నది. వేపపువ్వు, వేప ఆకు రెండూ ఉపయోగకరమైనవి. ఆయుర్వేద వైద్యులు వేపాకు విరివిగా వాడతారు. చర్మవ్యాధులకు పచ్చి వేపాకు నలుగు పెడతారు. అమ్మవారి జబ్బులలో రోగులకు, ఆకులు దట్టంగా ఉండే వేప రొట్ట వాడుతారు. వ్యాధులు సోకకుండా, ఇళ్ళ ముంగిళ్ళలో వేపాకు తోరణాలు కడుతుండడం, సర్వత్రా దర్శనమిచ్చే దృశ్యం. వసంత రుతువు సంబంధిత పర్వదినమైన ఉగాదినాడు దొరికే వేప పువ్వు వాడమనే పెద్దల ఉద్దేశం, ప్రాప్త కాలజ్ఞతకు నిదర్శనం. ఆ ఆచారమే సంప్రదాయ సిద్ధం, స్తవనీయం, సర్వోత్తమం.ప్రకృతి ఆరాధనకు పెరు మోసిన మన పెద్దలు, రుతు సంబంధమైన ఆయా పండుగల కార్యకలాపాలలో, ఆయా రోజులలో లభ్యమయ్యే, ప్రకృతి పదార్థాలకు, వేదాంతార్థంతో కలిపి ప్రాధాన్యత కల్పించారు. రాగల కష్టాలను, సుఖాలను అనుభవించడానికి, సంసిద్ధంగా ఉంటామని సూచించడానికి, "ఉగాది" నాడు, "నింబ కుసుమ భక్షణం", "పచ్చడి సేవనం" విధిని కల్పించారు. వేప చెట్టుకు వృక్ష శాస్త్ర నామం ఎవశ్రీఱు ఖఓఋుఎఅతీఋుఎష్ట్రు అని. ఇందులో ఎవశ్రీఱు అన్నది గ్రీకు పదం. ఖఓఋుఎఅతీఋుఎష్ట్రు అన్నది పారశీక తద్భవం. పారశీక భాషలో వేప చెట్టుకు, ఎవశ్రీఱు ఖఓఋుఎఅతీఋుఎష్ట్రు అని పేరు. దీనికి ఉత్తమ వృక్షం అని అర్థం పంచాంగంలో "నింబ కుసుమ భక్షణం" అని ఉన్నా, "ధర్మసింధువు" ఈ పర్వపు ఆచరణ విధానంలో "నింబ పత్రాషనం" అని ఉంటుంది. దీనినిబట్టి ఉగాదినాడు వేపాకు తినాలని స్పష్టమవుతున్నది. పువ్వైనా, ఆకైనా, వేప చెట్టుకు సంబంధించినవి సేవించడం ఉగాది విధాయక కృత్యాలలో ఒకటిగా మత గ్రంథాలు తెలుపుతున్నాయి. పొరుగు వారైన కర్ణాటక వారు అరవ వారు, ఉగాది రోజులు వేరైనా, ఆనాడు ప్రత్యేకంగా వేప వాడతారు. తెలుగువారితో సంపర్కం ఉన్న తావులలో వారిలాగే వేప పువ్వులు ఉగాది పచ్చడికి వినియోగిస్తారు.ఇక మాళవ, మహారాష్ట్ర, వంగ దేశస్తులు ఉగాది నాడు వేపపువ్వు కాకుండా వేపాకులను వాడతారు. మాళవ దేశస్థులు ఉగాది నాడు, వేపాకులను ముద్దగా నూరి సేవిస్తారు. వంగ దేశస్థుల ఉగాది తెలుగు వారి కంటే నెల రోజుల అనంతరం రావడం చేత, వేపపువ్వు అప్పటికి అరుదుగా లభించే కారణంగా వేపాకు వాడతారు. తెలుగునాట ఉగాది నాటికి వేపచెట్లు, ముమ్మరంగా పోతపోసి ఉంటాయి. అందుకే మన పూర్వీకులు వేప వృక్ష సంబంధిత కొత్త చిగుళ్ళను ఉగాది పర్వదినాన తినడాన్ని నిర్ణయించారు. వేప పువ్వు పచ్చడి ఉగాది నాడు మాత్రమే తినడమే కాదు, దాని లభ్యతను బట్టి విశేషంగా సేకరించి, ఎండబెట్టి ఉంచుకొని, ఏడాది పొడుగునా వేయించుకుని కూరలో, పచ్చడి గానో చేసుకుని, దానితో చారు కాచుకొని సేవిస్తూ, రక్తశుద్ధి, రక్త వృద్ధిని కలిగించుకోవడం, ఆరోగ్య కాముకుల ఆచరణ. "ఉగాది పండుగ నాడు ఏమి చేస్తే, ఏడాది పొడవునా అదే చేస్తుంటారు" అనే నానుడి, వేపపువ్వు వాడకం విషయంలో వాస్తవమే అనిపిస్తుంది.

## శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ కరపత్రిక విడుదల



**చౌటుప్పల్ :జై భీమ్ న్యూస్**

నూతన సంవత్సరం ఉగాది పండగ సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో దేవాలయ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి మరియు ధర్మకర్తల ఆధ్వర్యంలో వేద పండితులు శ్రీ సుధాకర్ శర్మ చే పంచాంగ శ్రవణం మరియు ఉగాది పచ్చడి భక్షాలు భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా శ్రీరామనవమి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం ఏప్రిల్ నెల ఆరవ తేదీ జరగనున్న సందర్భంగా కరపత్రిక విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ పురపాలక చైర్మన్ వెన్ రెడ్డి రాజు సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, సుర్వినరసింహా గౌడ్, ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెల రవి గౌడ్, మంచికంటిభాస్కర్, గుజల సురేందర్ రెడ్డి, దాచేపల్లి ప్రకాష్ గుప్తా, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ టౌన్ అధ్యక్షులు కల్పన మునుకుంట సత్యనారాయణ గౌడ్,కంచర్ల గోవర్ధన్ రెడ్డి, బొబ్బిళ్ళ శ్రీరాములు, వర్కాల రాము గౌడ్, తాడూరు పరమేశ, పస్తం గంగ రాములు, వడ్డగాని నరసింహ గౌడ్, బొబ్బిళ్ళ రాజేందర్, కొసనం రామిరెడ్డి, ఉప్పల కృష్ణ గుప్తా, గోషిక బాల నరసింహ, కాసుల వెంకటేశం గౌడ్, చింతలతిరుమల రెడ్డి, వీరమల్లయాదయ్య గౌడ్, మునుకుంట్ల జంగయ్య గౌడ్, పాశం రామాంజనేయులు, బండమీది ఎల్లయ్య, నల్ల పర్వతాలు యాదవ్, జక్కర్తి శేఖర్, ఉడుగు శ్రీశైలం గౌడ్, తూర్పునూరి రవి గౌడ్, సురవి మహేష్ గౌడ్,ఆలయ అర్చకులు రోహిత్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.



# బాధ్యతను "మరచిన" ప్రభుత్వాలు

- మిగతా 2లో..

స్పందించడం లేదంటేనే అర్థమైపోతుందన్నారు. స్వేచ్ఛ సమానత్వం భావ స్వేచ్ఛ ప్రకటనకు దేశవ్యాప్తంగా అన్ని మతాలకు సమాన హక్కులు కల్పించబడి ఉండగా భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను స్వేచ్ఛగా ఉపయోగించుకుంటున్న క్రైస్తవులపై మాత్రమే విరోచితమైన ,విచక్షణారహితమైన దాడులు జరగడం వెనకాల మత పెద్దల ప్రోత్సాహాలతో పాటు ప్రభుత్వాల సహకారం తప్పకుండా ఉంటుందని పలురకాల అనుమానాలు వ్యక్త పరిచారు. క్రైస్తవం అంటే చిన్నచూపు చూసే భారతదేశంలో ప్రపంచంలోని క్రైస్తవ దేశాలు ఇతర మతాలకు ఇస్తున్నటువంటి విలువలను, గౌరవాన్ని ఒక్కసారి భారతదేశం గుర్తించాలన్నారు. పాస్టర్ రెవరెండ్ ప్రవీణ్ పగడాల హత్య కేసులో మౌఖిక విచారణ నివేదిక నిర్వహించిన రెవెన్యూ అధికారులు ఎందుకు దానిని దాస్తున్నారంటూ సూటిగా అడిగారు. సంఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించిన రెవెన్యూ అధికారులు జిల్లా యంత్రాంగంతో పాటు కలెక్టర్, ఆర్డిఓ ,ఎమ్మార్వోలు తక్షణమే మౌఖిక విచారణ నివేదికను బయటపెట్టాలన్నారు. పోస్టుమార్టం నివేదిక ఉన్నట్టా.... లేనట్టా.... అంటూ అర్థం కాకుండా పోతుందన్నారు. సీసీ కెమెరాలు కనుసందాల్లో జరిగిన పోస్టుమార్టం నివేదికకే రక్షణ లేకుంటే సామాన్యుల పరిస్థితి ఏంటన్నారు. కసితీరా కొట్టి చంపినట్లు పక్కాగా ఆనవాళ్లు కనిపిస్తున్నప్పుడు ప్రభుత్వ యంత్రాంగాల విచారణలో అలసత్వం చేస్తూ ప్రభుత్వాలు ఒత్తిడితో పనికిమాలిన విచారణలు కొనసాగిస్తున్నారన్నారు. ఇదే సంఘటన రాజకీయ ముఖ్య నేతల్లోని కుటుంబాల్లో జరిగినట్లయితే ఇలాగే విచారించేవారా అంటూ ప్రశ్నించారు ఇతర మతాలు క్రైస్తత్వాన్ని ఎంత దూషించిన, క్రైస్తవులపై ఎన్ని దాడులు నిర్వహించిన కనీస చర్యలు చేపట్టలేని ప్రభుత్వాలు క్రైస్తవుల మీద జరుగుతున్న దాడులను మాత్రం అరికట్టలేకపోతుండడం ఒకే త్రైతే దాడులను ప్రోత్సహిస్తూ మతోన్మాదులను అసాంఘిక శక్తులను రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేస్తుండడం దేశవ్యాప్తంగా ఎక్కువైపోతుందన్నారు. భారతదేశ సంస్కృతి విలువలను మౌలిక విలువలను దిగజార్చడంలో మాత్రం ముమ్మాటికి ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధివిధానాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. దేవుని పరిచర్య రాజ్యవ్యాప్తి కొరకు హత సాక్షిగా మారిన పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య యావత్ ప్రపంచ క్రైస్తవ సమాజాన్ని కన్నీరు పెట్టిస్తుంటే మతోన్మాదులు అసాంఘిక శక్తులు ప్రభుత్వాలు ఆనందపడుతున్నాయన్నారు. ఒకవైపు పాస్టర్ ప్రవీణ్ పగడాల కుటుంబ సభ్యులు హత్యపై ఎలాంటి చర్యలకు పూనుకోబోమని స్పష్టంగా వెల్లడించినప్పటికిని ప్రభుత్వాలు మాత్రం కేసును నీరుగార్చే విధంగా అసలైన ఆధారాలను బయటికి రాకుండా క్రిమినల్స్ ని కాపాడడం కోసం ఇంతలా ప్రయాస పడుతున్నారన్నారు. పాస్టర్ ను హతమార్చనోళ్ళకు భద్రత కల్పిస్తున్నట్టుగా ప్రభుత్వాల వ్యవహారం కనిపిస్తుందన్నారు. నిజాయితీని ప్రదర్శించాల్సిన ప్రభుత్వాలు కేసును నీరుగార్చే విధంగా విచారణను కొనసాగిస్తున్నట్లు ప్రభుత్వ అధికారుల తీరు వెల్లడిస్తుందన్నారు. నిండు ప్రాణాన్ని బలిగొన్నాక కూడా కనికరం చూపకుండా ఆధారాలను కనుమరుగు చేస్తున్నారంటే మానవజన్మ ఎంత కసాయితనానికి దిగజారుతుందో అర్థం చేసుకోవాలన్నారు. భారతదేశవ్యాప్తంగా అన్ని మతాలలో మత పెద్దలు ఉన్నారని వాళ్లు అవలంబిస్తున్న క్రమశిక్షణను, దైవభక్తిని అన్ని మతాల భక్తులు విశ్వాసులు కూడా ప్రదర్శించే విధంగా హిత బోధలు చేయాలన్నారు. దేశవ్యాప్తంగా ఒక్క క్రైస్తవాన్ని మాత్రమే టార్గెట్ చేసుకుంటే ప్రపంచ దేశాలు భారతదేశాన్ని టార్గెట్ చేసుకునే పరిస్థితులను కల్పించొద్దన్నారు. ప్రపంచవ్యాప్తంగా సంపన్న దేశాలన్నీ క్రైస్తత్వంతో నిండుకున్న సంగతిని మర్చిపోవద్దన్నారు. పైగా కేంద్ర మంత్రుల పిల్లలందరూ ప్రపంచ దేశాలలో క్రైస్తవ యూనివర్సిటీలలో విద్యను అభ్యసిస్తుండగా భారతదేశం పరిధిలో క్రైస్తవ్యంపై విధిస్తున్న కఠినమైన ఆంక్షలు దేనికొరకన్నారు. ఏ మత ధర్మంలో ప్రముఖులను, క్రైస్తవులను చంపవచ్చునని రాసిపెట్టి ఉందో మతోన్మాద శక్తులు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఒకవైపు మణిపూర్ లాంటి ప్రాంతం రెండు తెగల మధ్య గొడవలతో సంవత్సరాలుగా వేల మంది ప్రాణాలు కోల్పోతుండగా భారతదేశంలోని అంతర్భాగమైన మణిపూర్ రాష్ట్రాన్ని కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద ఉన్నప్పటికీ రాగద్వేషాలు రెచ్చగొడుతున్నారే తప్ప నేటికీ సమస్యకు పరిష్కార మార్గాన్ని అందించలేకపోతున్నారన్నారు. అదే సంఘటన వేరే మతంలో గనుక జరుగుతున్నట్లయితే కేంద్ర ప్రభుత్వం ఇలాగే వ్యవహరించేవారా! అని చెప్పాలన్నారు. భారతదేశంలో క్రైస్తవులపై దాడులు ,హత్యలు, మర్డర్లు, మానభంగాలు, క్రైస్తవ చర్చిల కూల్చివేతలు కొత్తెమికాదని పైగా ఇతర దేశాల సహాయ నిధులను నిలిపివేయడంలో కేంద్ర ప్రభుత్వం తీరని కుట్రలు పన్నుతుండగా భారతదేశ నీతి సూక్తులు ఎవరు పాటిస్తున్నారు. భారతదేశం నా మాతృభూమి భారతీయులందరూ నా సహోదరులు నేను నా దేశమును ప్రేమిస్తున్నాను అనే ప్రతిజ్ఞను మాటమాత్రానికే చదువుతూ క్రైస్తవుల అణచివేతను ప్రదర్శిస్తున్న ప్రభుత్వాలు వ్యక్తిగతంగా చదువుతున్న ప్రతిజ్ఞ కైనా గౌరవమిచ్చి తీరాలన్నారు. పాస్టర్ హత్య కేసును చేదించడంలో ఇంతటి అవహేళన విచారణను కొనసాగిస్తున్న ప్రభుత్వ వ్యవస్థలు, ప్రభుత్వ నాయకులు ప్రజాస్వామ్యానికి రక్షణ లేకుండా చేస్తున్నరన్నారు. ప్రజల ప్రాణాలను అతి కిరాతకంగా హతమార్చే సంస్కృతికి మతాలను దిగజారుస్తున్నారంటే ప్రభుత్వాల పరిపాలన మతాల పైన కొనసాగుతుందా ప్రజల పైన కొనసాగుతుందా ప్రజాస్వామ్య రక్షణ పైన కొనసాగుతుందా ప్రభుత్వాలను పాలిస్తున్న నాయకులు గుండెల మీద చేయి వేసుకొని ప్రమాణం చేయాలన్నారు.

**కేసులో కీలక పరిణామాలు..**

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పట్ల కొనసాగుతున్న విచారణలో భాగంగా పోలీస్ అధికారులు విచారణ వివరాలను ఒక్కొక్కటిగా బయటకు విడుదల చేస్తుంటే అకస్మాత్తుగా పోలీస్ అధికారుల విచారణకు సంబంధం లేకుండా పాస్టర్ ప్రవీణ్ మద్యం దుకాణంలో మద్యం కొనుగోలు చేస్తున్నట్లుగా రోడ్డుపై నిరసిస్తూ కూర్చున్నట్లుగా తాగి వాహనం నడిపాడని మరికొంతమంది పోలీస్ విచారణకు వ్యతిరేకంగా అప్పుడే సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారన్నారు. పాస్టర్ రోడ్డుపై కూర్చొని ఉండగా ఫోటో తీసిన వ్యక్తి ఎవరో ఇప్పటివరకు ఎవరికీ తెలియడం లేదు. చనిపోయిన వ్యక్తిపై తప్పుడు విచారణ కొనసాగిస్తూ ఆధారాలను తారుమారు చేసే విషపూరితమైన కుట్రలు జరగడాన్ని తెలుగు రాష్ట్రాల ప్రజలతో పాటు ప్రపంచమంతా గమనిస్తుందన్న సంగతిని ఎవరు మర్చిపోవద్దన్నారు. చనిపోయి పడి ఉన్న సంఘటన స్థలం వద్ద కర్రలకు రక్తం ఉన్నట్లు ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ (ఎమ్మార్వో)క్లియర్ గా నివేదికలు రాసినప్పుడు వాటిని ఎందుకు దాస్తున్నారంటూ ప్రశ్నించారు. చివరగా ఏ వాహనం తాగలేదు పాస్టర్ కు పాస్టరే స్వతహాగా తాగి పడిపోయి చనిపోయాడనే విషయాన్ని వెల్లడించడానికి ఈ తదంగమమతా ఆడుతున్నారని స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. పోలీసులకు తెలియకుండా ఇదంతా జరుగుతుందా అని తెలుగు రాష్ట్రాల ప్రజలు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. ప్రభుత్వాలు కేసు విచారణను అన్ని కొనాల్లో దర్యాప్తు చేస్తున్నామంటూ అసలు కొనాలని మరిచిపోయి సాధారణ విషయాలను వెలుగులోకి తేవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు నమ్మేది ప్రభుత్వాలను, పోలీస్ అధికారులను అలాంటప్పుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోలీసు శాఖ ఏమీ చేయలేదని స్పష్టంగా తీలిపోతుందన్నారు. నారా లోకేష్ లాంటి నాయకుడు పాస్టర్ మృతి పట్ల ఏమి తెలియకుండానే యాక్సిడెంట్ అని ట్విట్టర్ వేదికగా ట్విట్ చేసి డిలీట్ చేసినప్పుడే కేసు విచారణ ఏ స్థాయిలో ప్రభావితం చేయబడుతుందో అర్థమవుతుందన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టడం మతవిద్వాంసాలను రెచ్చగొట్టడం ఇకనైనా మానండి అంటూ సూచించారు. చనిపోయిన వ్యక్తిపై తప్పుడు దూషణలు పలకడం ఏ మత గ్రంథంలో లేదన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు చేస్తామని ప్రగల్భాలు పలికే ప్రతి రాజకీయ నాయకుడు పాస్టర్ హత్య పట్ల నిజాయితీ కలిగిన విచారణను కొనసాగిస్తున్నామని మనస్సాక్షి పైన గుండెలపైన కుటుంబ సభ్యుల పైన వాళ్లు విశ్వసించే భగవంతుని పైన ప్రమాణం చేసి చెప్పగలరా! అన్నారు. కేసు విచారణ నడుస్తున్న తీరేమోగాని తెలుగు ప్రజలు తెలుగు ప్రజల మతాల మధ్య విధ్వంసకరమైన రాగద్వేషాలు రెచ్చగొట్టబడుతున్నాయన్నారు. ప్రభుత్వాలు మొదటగా సోషల్ మీడియాను కంట్రోల్ చేస్తూ కేసుకు సంబంధించిన వివరాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి, నారా లోకేష్ లాంటి నాయకులు ప్రజలకు తెలియజేస్తే బాగుంటుందని కోరినారు. ఇంత జరుగుతున్న తెలుగు రాష్ట్రాలు అట్టుడుకుతున్న ప్రభుత్వ పెద్దలు కేవలం పోలీసులను మాత్రమే రంగంలోకి దింపారు తప్ప జరిగిన సంఘటనపై ఎవరూ నోరు మెదపకపోవడం బాధాకరంగా ఉందన్నారు. చనిపోబడిన పాస్టర్ కు సమాధి జరుగుతున్న సందర్భంలో సుమారుగా లక్షకు పైన జనం రావడం అనేది దేనికి సూచనో విమర్శకులు అర్థం చేసుకోవాలన్నారు.

# మోకాళ్ల నొప్పులు తగ్గాలంటే..?

ఇప్పుడు చెప్పే లడ్డూను రోజుకు ఒకటి తింటే మనం చాలా రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే ఈ లడ్డూలను పిల్లల దగ్గర నుండి పెద్దల వరకు ఎవరైనా కూడా తినవచ్చు.ఈ లడ్డూలను తినడం వల్ల ఎముకలు, దంతాలు చాలా ధృడంగా తయారవుతాయి.అలాగే కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పులు తగ్గుతాయి.ఇంకా క్యాల్షియం లోపంతో బాధపడే వారు ఈ లడ్డూలను తినడం వల్ల క్యాల్షియం లోపం తగ్గడంతో పాటు మళ్ళీ రాకుండా ఉంటుంది. అలాగే ఈ లడ్డూలను తినడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి కూడా బాగా పెరుగుతుంది. అలాగే అనారోగ్య సమస్యలు కూడా మన దరి చేరకుండా ఉంటాయి.ఇంకా రక్తహీనత సమస్య తలెత్తకుండా ఉంటుంది. అలాగే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా ఉంటాము.పిల్లలకు ఈ లడ్డూలను ఇవ్వడం వల్ల వారిలో ఎదుగుదల కూడా చాలా చక్కగా ఉంటుంది.ఇంకా అంతేకాకుండా అ లడ్డూలను తినడం వల్ల రక్తపోటు కూడా ఈజీగా అదుపులో ఉంటుంది.అలాగే శరీరంలో ఇన్ ప్లామేషన్ కూడా తగ్గుతుంది. స్త్రీలు ఈ లడ్డూలను తినడం వల్ల వారికి నెలసరి సక్రమంగా వస్తుంది. ఇంకా అంతేకాకుండా చర్మం ఇంకా జుట్టు ఆరోగ్యం కూడా బాగా మెరుగుపడుతుంది. ఇక మన ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేసే ఈ లడ్డూలను తయారు చేయడం కూడా చాలా సులభం. కేవలం రెండంటే రెండు పదార్థాలతో మనం ఈ లడ్డూలను తయారు చేసుకోవచ్చు. ఇక క్యాల్షియం లోపాన్ని నివారించే ఈ లడ్డూలను ఎలా తయారు చేసుకోవాలి.. వాటి తయారీకి కావల్సిన ఆ రెండు పదార్థాలు ఏమిటి? వంటి పూర్తి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. ఈ లడ్డూలను తయారు చేసుకోవడానికి మనం నువ్వులను ఇంకా ఖర్జూరాలను ఉపయోగించాల్సి ఉంటుంది.ఈ రెండు కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేసేవే. వీటిలో మన శరీరానికి అవసరమయ్యే చాలా పోషకాలు, ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. వీటితో లడ్డూలను తయారు చేసి తీసుకోవడం వల్ల మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు.

# కేయూ బడ్జెట్‌తో నూతన ఉత్తేజం















**అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా రూపకల్పన చేశారు**
**బ్లాక్ గ్రాంట్ పెంచడమే కేయూ అభివృద్ధికి మేలు జరగబోతుంది**
**వీసీ ఆచార్య ప్రతాప్ రెడ్డి కేయూ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారు**
**నిధుల ఉపయోగం నిష్పక్షపాతంగా కొనసాగుతుంది**
**కేయూ బడ్జెట్ ను అభినందించిన మాజీ వీసీలు**
**ఒక్కసారిగా పెరిగిన కేయూ బడ్జెట్ రూపకల్పన**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

కాకతీయ విశ్వవిద్యాలయం 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి రూపాయలు 428.82 కోట్లతో అంచనా బడ్జెట్ ను ప్రతిపాదించింది. శనివారం వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో జరిగిన 40 వ అకాడమిక్ సెనెట్ సమావేశం లో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం , అకాడమిక్ సెనెట్ సభ్యుల సమక్షం లో విశ్వవిద్యాలయ అర్థ శాస్త్ర విభాగ ఆచార్యులు, దూర విద్యాకేంద్ర సంచాలకులు, పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్ బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. సంవత్సరం పాటు ఉద్యోగుల వేతనాలు, విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ లు, ఉద్యోగ విరమణ భత్యాలు, నిర్వహణ ఖర్చులు, పరిక్షలు, అబివృద్ధి కార్యక్రమాలకు, ఇతర ఖర్చులు కు రూపాయలు 369.21 కోట్లు కేటాయించారు. మొత్తం బడ్జెట్ లో రాష్ట్ర ప్రభుత్వ నుంచి గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూపంలో రూపాయలు 195.62 కోట్లు కాగ ఇతర వనరులు నుంచి రూపాయలు 170.55 కోట్లు రాబడి వస్తుంది అని అంచనా వేసారు, వీటిలో యూజిసి ఎరియర్స్ రూపంలో రూపాయలు 32.81 కోట్లు, అకాడమిక్ మరియు ట్యుషన్ ఫీజుల రూపంలో రూపాయలు 8 కోట్లు, అంతర్గత వనురులు ద్వార రూపాయలు 41.80 కోట్లు, పరిక్షల విభాగం నుంచి 50.06 కోట్లు ముఖ్యంగా ఉన్నాయి. ఖర్చులను, రాబడులను ఆచార్య సురేష్ లాల్ 8 అంశాల్లో చూపించారు, అదే సమయం లో రూపాయలు 2.45 కోట్లు లోటు ఉంటుంది అని వెల్లడించారు, ఉద్యోగుల జీతాలకు, పెన్షన్ లకు రూపాయలు 211.41 కోట్లు, నిర్వహణ కు కార్యక్రమాలకు 8.80 కోట్లు, పరిక్షలు కు 50.06 కోట్లు, అకాడమిక్ కార్యక్రమాలకు 8.36 కోట్లు, అబివృద్ధి కార్యక్రమాలకు 84.38 కోట్లు వెచ్చిస్తున్నట్టు తెలిపారు, వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి తన రిపోర్ట్ లో విశ్వవిద్యాలయ అబివృద్ధి లో అందరి కృషి ఉంది అని అన్నారు, బాధ్యత తో విశ్వవిద్యాలయాని ముందుకు తీసుకోని వెల్తమ అని, 2026 లో విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవ సంవత్సరం లోనికి అడిగిడుతుంది అని, నూతన కోర్స్ లు జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా తీసుకోని వస్తామని, బోర్డ్ అఫ్ స్టడీస్ లను బలోపేతం చేస్తామని, సిలబస్ లలో మార్పులు, డిజిటలికరణ దీశగా అడుగులు ఉంటాయి అని, గత 10 సమవత్సరలల్లో 3000 రీసెర్చ్ పత్రాలు గొప్ప ఇండెక్స్ తో వచ్చాయి అన్నారు, గత 5 సంవత్సరాలలో 65 ప్రాజెక్ట్ లు, 85 మంది విద్యార్థులు జాతీయ స్థాయి పరిక్షల అర్హత సదిన్చారని, రుసా నిధులతో వ్యక్తిగత ప్రాజెక్ట్ లు, డిపార్టుమెంటు ప్రాజెక్ట్ లు తీసుకోని వస్తునట్టు, 2025 సంవత్సరంలో కే హబ్ ను వాడుకలోనికి తీసుకోని వస్తునట్టు, 6 వ జేనేరెషన్, మెషిన్ లెర్నింగ్, మార్కెట్ ఓరియెంటెడ్ కోర్స్ లు తీసుకోని వస్తామని, న్యాక్ %ాా% ప్లస్, ఎన్.ఐ.ఆర్. ఎఫ్ ర్యాంక్, యు.ఐ గ్రీన్ మెట్రిక్ ర్యాంక్ లలో కలిగి ఉంది అని, పూర్వ విద్యార్థులు సహకారంతో కొత్తగూడెం లో అకాడమిక్ బ్లాక్ నిర్మాణం జరిగింది అని, కార్పొరేట్ సామజిక బాధ్యత లో బాగంగా జెన్కో 1.00 కోటి రూపాయలు అందించింది అని, ఇన్ఫోసిస్ సంస్థ నుంచి దశల వారిగా 300 కంప్యూటర్ లు అందుకుంతం అని, హరితాహారంలో బాగంగా 11 వేల మొక్కలు కాంపస్ లో నాటినట్టు, ఎన్.ఎస్.ఎస్. ద్వార పెద్ద ఎత్తున రక్తదాన సేకరణ జరిగినిడ్ అని, ఇంజనీరింగ్ కాలేజీ లలలో 195 ప్రాంగణ నియామకాలు జరిగినట్టు, కామర్స్ విభాగం లో 90 జరిగినట్టు వెల్లడించారు, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సిలబస్ లో మార్పులు, నైపుణ్య శిక్షణ చేపట్టనునట్టు, టీచింగ్ నియామకాలకు, విద్యార్థి టీచర్ నిష్పత్తి అమలకు క్రుశిచేస్తునట్టు, పూర్వ విద్యార్థులు నుంచి ఫండ్స్ కు కృషి చేస్తామని, పూర్వపు వైస్ ఛాన్సలర్ ల సేవలు మరువలేనివి అన్నారు, అలుమ్ని ఫండ్, కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమర్పించటానికి 293.00 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసామని, బోధనా, పరిశోధనపై శ్రద్ధ పెట్టాలని అన్నారు, బడ్జెట్ పై పాలక మండలి సభ్యులు పుల్లురి సుధాకర్ మాట్లాడుతూ బడ్జెట్ కోసం పూర్తీగా సాంప్రదాయ పద్దతుల పై ఆదరపడకుండా, ఇతర వనరుల పై ఆధారపడి ఆదాయం పెంచుకోవాలి అన్నారు, బాలు చౌహాన్ మాట్లాడుతూ గత బ్లాక్ గ్రాంట్ తో పోలిస్తే ప్రస్తుత గ్రాంట్ ఆశాదయకంగా ఉంది అన్నారు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుంది అన్నారు, కాకతీయ విశ్వవిద్యాలయం రాష్ట్రం లో టాప్ గా ఉండాలి అన్నారు, విద్యార్థులలో మార్పు తీసుకోని వచ్చే బాధ్యత అధ్యాపకుల పై ఉంది అన్నారు, అనితా రెడ్డి మాట్లాడుతూ ఎన్నో పరిమితులు ఉన్న బడ్జెట్ లు చాల గొప్పగా రూపొందించారు అన్నారు, యూనివర్సిటీ ని రక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అన్నారు, డాక్టర్ చిర్రా రాజు మాట్లాడుతూ బ్లాక్ గ్రాంట్ పెంచినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు, పూర్వపు వైస్ ఛాన్సలర్ ఆచార్య విద్యావతి మాట్లాడుతూ వార్షిక నివేదిక లో సంస్కరణలు తీసుకోని రావాలని, ఒకప్పుడు విభాగ అధిపతులుగా సీనియర్ ప్రొఫెసర్ లు ఉన్నారు కానీ నేడు కాంట్రాక్టు టీచర్ లు కుడా దొరకక పోవటం శోచనీయం అన్నారు, పరిశోధక విద్యార్థుల పరిశోధన పూర్తీ అయ్యే వరకు సూపర్ వైజర్ గా కొనసాగాలి, సహకరించాలి అన్నారు, ఆచార్య వి. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వానికి యూనివర్సిటీ ల పై సానుకూల దృక్పదం ఉంది అన్నారు, దూర విద్య, సెల్ఫ్ ఫైనాన్సు కోర్స్ లను బలోపేతం చేయాలనీ, టీం ల పని చేయాలనీ అన్నారు, ఆచార్య లింగమూర్తి మాట్లాడుతూ బ్లాక్ గ్రాంట్ పెరగాలి, నియామకాలు జరగాలి, నాణ్యమైన విద్యనూ అందించాలి అన్నారు, అకాడమిక్ సెనెట్ సభ్యులు డాక్టర్ అంపశయ్య నవీన్ మాట్లాడుతూ నిరంతరం స్మారక ఉపన్యాస కార్యక్రమాలు జరగాలి అన్నారు, మాణిక్యం మాట్లాడుతూ ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి, బాబా సాహెబ్ స్ఫూర్తి తో కొనసాగాలి అన్నారు, డీన్ ఆచార్య హనుమంతు మాట్లాడుతూ టీచర్ పి.ఆర్.సి బకాయలు చెల్లించాలని పరిశోధన సౌకర్యాలు కల్పించాలి అన్నారు, ఆచార్య ఎన్.రామనాథ కిషన్ మాట్లాడుతూ కాంపస్ పెద్ద ఎత్తున క్లీన్ గ్రీన్ చేపట్టాలని, విశ్రాంత ఉద్యోగులకు సౌకర్యాలు కల్పించాలి అన్నారు, అనంతరం సభ బడ్జెట్ ను ఏకగ్రీవంగా ఆమోదించింది, తదుపరి వైస్ ఛాన్సలర్ 2024 %-% 25 స్టాండింగ్ కమిటీ మినిట్స్, 2023 %-% 24 వార్షిక నివేదిక ప్రతిపాదించగా, సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. 40 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యోగ ప్రస్తానం లో వివిధ హొదాలల్లో పని చేసి ఏప్రిల్ నెలలో ఉద్యోగ విరమణ గావిస్తున్న ఫైనాన్సు ఆఫీసర్ తోట రాజయ్య ను శాలువా, జ్ఞాపిక . బోకే తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు వైస్ ఛాన్సలర్ లు, పాలకమండలి సభ్యులు, అకాడమిక్ సెనెట్ సభ్యులు, డీన్ లు, ప్రత్యేక అతిధులు పాల్గొనగా అకాడమిక్ విభాగ సహాయ రిజిస్ట్రార్ డాక్టర్ కోలా శంకర్ స్వాగతం పలుకగా, ఫైనాన్సు ఆఫీసర్ తోట రాజయ్య వందన సమర్పణ గావించారు, అకౌంట్స్ విభాగ సహాయ రిజిస్ట్రార్ కే. శ్రీలత, పర్యవేక్షకుడు ఎం. భాస్కర్, వి. హేమ రాణి తో పాటు అకౌంట్స్, అకాడమిక్, ఆడిట్ ఇతర విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదరికం లేని సమాజమే నా జీవితాశయం

**గత ప్రభుత్వంలో అందరికీ అవమానాలే...**
**ఇక వచ్చే ఐదేళ్లూ అందరికీ రాజపూజ్యం**
**ఈ ఉగాది తెలుగువారి జీవితాల్లో వెలుగులు నింపాలి**
**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**
**తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో పాల్గొన్న సీఎం**
**వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి కళారత్న, ఉగాది అవార్డుల ప్రదానం**



**(అమరావతి, జైభీమ్ న్యూస్)**

పేదరికం లేని సమాజమే తన జీవితాశయమని అందులో భాగంగానే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు తేవాలని, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. తొలుత ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పద్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ నిర్వహించిన పంచాంగ శ్రవణంలో చంద్రబాబు పాల్గొన్నారు. టీటీడీ పంచాంగం సహా వ్యవసాయ శాఖ, ఉద్యానశాఖ పంచాంగాలను సీఎం ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ వార్షిక ఉత్సవాల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

**మన సంస్కృతి, సంప్రదాయాలు గొప్పవి..**

భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో విశిష్టమైనవి. చరిత్రను మర్చిపోతే మనం ఉనికి కోల్పోతాం. ఉగాది అంటే మనకు గుర్తొచ్చేది పచ్చడి, పంచాంగ శ్రవణం. షడ్రుచుల మేళవింపు ఉగాది పచ్చడి. నాకు ఇంకా గుర్తుంది. చిన్న వయసులో రచ్చబండపై గ్రామస్తులంతా కూర్చుని ఉగాది శ్రవణం వినేవాళ్లం. మన సంప్రదాయాలు మరిచిపోకూడదనే ఉద్దేశంతో తెలుగు భాష, కళలకు ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో ఆనాడు హైదరాబాద్‌లో హైటెక్ సిటీ పక్కన అవధాన కేంద్రం , అన్నమయ్య క్షేత్రం, శిల్ప కళా వేదిక ఏర్పాటు చేశాం. ఢిల్లీ ఏపీ భవన్, చెన్నై పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్‌లో ప్రభుత్వం తరపున ఉగాది వేడుకలు నిర్వహిస్తున్నాం.

**నూతన ఆవిష్కరణలు తప్పనిసరి..**

ప్రపంచం వేగంగా మారుతోంది. ఈ పోటీ ప్రపంచంలో నూతన ఆవిష్కరణలు జరుగుతూనే ఉండాలి. ప్రతి ఒక్కరూ హార్డ్ వర్క్ కాకుండా స్మార్ట్ వర్క్ చేయాలి. కేవలం 25 ఏళ్లలోనే అమెరికన్ల కంటే రెండింతలు ఆదాయం సంపాదించింది మన తెలుగువారే అయినందుకు నాకు గర్వంగా ఉంది. నేనూ, ప్రధాని మోదీ, మిత్రులు పవన్ కల్యాణ్ ఆలోచించేంది ఒకటే. మన రాష్ట్రం, దేశం బాగుండాలని. ప్రపంచంలో మనదేశం అగ్రస్థానంలో ఉంటే, దేశాన్ని నడిపించే శక్తి తెలుగుజాతికి ఇవ్వాలని ఆ భగవంతుణ్ని కోరకుంటున్నాను.

**గత ప్రభుత్వ పాలనతో రాష్ట్రం కళ తప్పింది..**

గత ప్రభుత్వ పాలనలో ఆ ఐదేళ్లూ రాష్ట్రం కళ తప్పింది. అందరం కూర్చుని సంతోషంగా మాట్లాడుకునే పరిస్థితి లేదు. గడిచిన ప్రభుత్వం సృష్టించిన సమస్యలు నా సుధీర్ఘ రాజకీయ అనుభవంలో ఏనాడు చూడలేదు. అన్నీ చిక్కుముడులే. ఒక్కో చిక్కుముడిని విడదీస్తూ వ్యవస్థను సరిచేస్తున్నాం. ఈ ఏడాది రూ. 3.22 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టాం. ప్రజల ఆదాయం పెరగాలి. తద్వారా జీవన ప్రమాణాలు పెరిగి అందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలి.

**టెక్నాలజీని యువత అందిపుచ్చుకోవాలి..**

ఆనాడు నేను హైటెక్ సిటీ నిర్మించాను. ఐటీని ప్రమోట్ చేశాను. దీంతో వేలాది మంది ఐటీ నిపుణులు పుట్టుకొచ్చారు. వారంతా దేశ, విదేశాల్లో ఆర్థికంగా స్థిరపడ్డారు. వారి తల్లిదండ్రులు సంతోషంగా ఉన్నారు. నాడు ఐటీ ప్రమోట్ చేశాను. నేను ఏఐ, క్వాంటమ్ వ్యాలీ గురించి మాట్లాడుతున్నాను. అలాగే ఆనాడు నేను సెల్ ఫోన్లను ప్రమోట్ చేస్తే దాన్ని కూడా కొందరు ఎగతాళి చేశారు. ఈరోజు సెల్ ఫోన్ లేకపోతే మనం ముందుకు వెళ్లలేని పరిస్థితి ఉంది. అయితే సెల్ ఫోన్‌ను సక్రమంగా వినియోగించుకుంటే జీవితంలో అనూహ్య మార్పులు వస్తాయి. వ్యసనంగా మారితే మాత్రం సమస్యలు వస్తాయి.

**పేదరిక లేని రాష్ట్రమే లక్ష్యం - అందుకే పీ4**


సంపద కొందరికే పరిమితం కాకూడదు. ప్రతి ఒక్కరికీ మెరుగైన జీవన ప్రమాణాలు అందినప్పుడు సమసమాజ స్థాపన సాధ్యమవుతుంది. ఎన్టీఆర్, మహాత్మాగాంధీ, అంబేద్కర్ సహా ఎవరూ పుట్టుకతోనే గొప్పవారిగా పుట్టలేదు. వచ్చిన అవకాశాలను ఉపయోగించుకుని మహోన్నత వ్యక్తులుగా ఎదిగారు. నేడు ఉగాది పర్వదినాన మార్గదర్శి- బంగారు కుటుంబం జీరో పావర్టీ-పీ4కు శ్రీకారం చుట్టాను. సంపన్నులు పేదలను ఆదుకోవాలి. వారిని ఆర్థికంగా పైకి తేవాలి. అందరికీ విద్య, వైద్యం అందాలి. సమాజంలో ఉన్నత స్థానంలోని 10 శాతం మంది... సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం పేద కుటుంబాలను ఆదుకుని వారి ఆర్థిక అభ్యున్నతికి స్వచ్ఛందంగా ముందుకువచ్చి సహకరించాలి. దాతృత్వంలో మన తెలుగువాళ్లు ప్రపంచానికే ఆదర్శం కావాలి.

**పీపుల్ ఫస్ట్ మా నినాదం..**

ఈ 9 నెలల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా పీపుల్స్ ఫస్ట్ నినాదంతోనే పాలన సాగిస్తున్నాం. ఓవైపు సంక్షేమం, అభివృద్ధి అందిస్తూనే మరోవైపు రాష్ట్రానికి పెట్టుబడులు తెస్తున్నాం. గతంలో నేను ప్రజల వద్దకు పాలన ప్రవేశపెట్టాను. ఇప్పుడు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చి ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు.

**ఉగాది పురస్కారాలు..**

నాగఫణి శర్మను 30 ఏళ్లుగా చూస్తున్నానని... అయితే ఆయనలో ఎలాంటి మార్పు రాలేదని ముఖ్యమంత్రి అన్నారు. వారి సేవలను గుర్తించి పద్మశ్రీ ఇవ్వడం మన తెలుగువారు అందరికీ గర్వకారణమని చెప్పారు. ఉగాది ఉత్సవాల సందర్భంగా వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డుల ప్రదానం జరిగింది. 86 మందికి కళారత్న అవార్డులు, 116 మంది ఉగాది అవార్డులు అందుకున్నారు.



జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem



# చైల్డ్ ఆర్టిస్ట్ గా ఎంట్రీ ఇచ్చిన నీలిమారాణి

చైల్డ్ ఆర్టిస్ట్ గా చాలా సీరియల్స్ లో, సినిమాలలో కనిపించిన నీలిమారాణి చాలామందికి గుర్తుండే ఉంటుంది. 'ఇది కథ కాదు'... 'వసుంధర'... 'కళంకిత' వంటి సీరియల్స్ ద్వారా ఆమెకి మంచి పేరు వచ్చింది. ఆ తరువాత ఎక్కువగా తమిళ సీరియల్స్, తమిళ సినిమాలతో బిజీ అవుతూ వచ్చింది. తాజాగా 'సుమన్ టీవీ'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె అనేక విషయాలను గురించి ప్రస్తావించారు. నేను నటించిన ఫస్ట్ సీరియల్ 'కిట్టిగాడు'... ఫస్టు మూవీ 'క్షత్రియ పుత్రుడు'. ఆ తరువాత వరుసగా అవకాశాలు వస్తూనే ఉన్నాయి... నేను చేస్తూనే వెళ్లాను. కెరియర్ ఆరంభంలో 'విధి' వంటి సీరియల్ లో నాకు పెద్ద రోల్ దక్కడం నా అదృష్టంగా భావిస్తాను. తమిళంలో నేను చేసిన సినిమాలు తెలుగులోకి డబ్ అవుతూ ఉండటం వలన తెలుగు ఆడియన్స్ నన్ను గుర్తుపెట్టుకున్నారు. తెలుగులో నేరుగా చేయకపోవడానికి కారణం, అవకాశాలు రాకపోవడమే" అని అన్నారు. "నేను కష్టపడి పైకి వచ్చాను... అందువలన సహజంగానే నేను హడావిడి చేయలేను. నాకు నేనుగా డిస్ ప్లే చేసుకోలేను. ఇంతవరకూ వచ్చిన అవకాశాలన్నీ కూడా నా యాక్టింగ్ గురించి తెలిసినవారే పిలిచి ఇచ్చారు. సీరియల్స్ చేస్తూ కోట్లు సంపాదించడమనేది దాదాపుగా జరగదు. ఆర్థికంగా చూసుకుంటే మా ఫ్యామిలీ చాలా హ్యాపీగా ఉంది. తెలుగు నుంచి అవకాశాలు వస్తే చేయడానికి సిద్ధంగా ఉన్నాను" అని చెప్పారు.





## జాన్వీ ర్యాంప్ వాక్

బాలీవుడ్ యంగ్ హీరోయిన్ జాన్వీ కపూర్ సినిమాలతోనే కాదు, వాణిజ్య ప్రకటనలతోనూ ఫుల్ బిజీ. దీనికి తోడు ఫ్యాషన్ వీక్ లతోనూ అమ్మడు అలరిస్తోంది. తాజాగా ముంబయిలో జరిగిన ప్రఖ్యాత లాక్మే ఫ్యాషన్ వీక్ లో జాన్వీ కపూర్ ర్యాంప్ వాక్ చేసింది. ఇతర మోడల్స్ తో కలిసి ఆమె వయ్యారంగా నడిచి వస్తుంటే ఫ్యాషన్ వీక్ కు హాజరైనవారు స్టన్ అయ్యారు. ప్రొఫెషనల్ మోడల్స్ కు తీసిపోని రీతిలో ర్యాంప్ వాక్ చేసిన జాన్వీ... ట్రెండీ అవుట్ ఫిట్ లో జిగేల్మంది. ర్యాంప్ పై జాన్వీ సోయగాలు నెట్టింట కుర్రకారును గిలిగింతలు పెడుతున్నాయి. ఆ వీడియోను మీరు కూడా చూసేయండి.